# క్రొత్త మాస్టారుగా ఎక్స్ట్రాడెంటుగా



-గోవిందరాజు సీతాదేవి

చెప్పకుండా విజయవాడ వరకూ వచ్చేలా చేసింది.

అమ్మమ్మా, తాతయ్యా హడిలిపోయి మాతులూ గోతులూ వెతికి మామయ్య మీద యుద్ధం ప్రకటించటంతో లడరుసు భయపడి ఊళ్ళమీద వెతకటానికి పడి అమ్మకి టెలిగ్రామ్ ఇచ్చి ఆఖరుకి విజయవాడలో రైల్వే క్యాంటీన్లు తనని పట్టుకుని వెనక్కి తీసుకు వెళ్ళడం అన్నీ గుర్తు కొస్తున్నాయి రాధాకృష్ణకి. తెలిసీ తెలియక చేస్తున్న వెధవ పనులని ఓ సారి వివరంగా ఆలోచించుకునేలా చేసింది మామయ్య కొట్టిన చెంపదెబ్బ. ఆ తరవాత మరెప్పుడూ మామయ్యకి ఫిర్యాదు అందనీయలేదు. బుద్ధిమంతుడిలా స్కూలు ఫైనలు పాసై ఆ ఊరి హైస్కూలుకి గుడ్‌బై కొట్టి కాలేజీలో చేరి అమ్మా, నాన్నా దగ్గరే చదువు పూర్తి చేసుకోగలిగాడు. అప్పుడప్పుడూ సెలవుల్లో అమ్మమ్మగారి ఊరు వెళ్ళి పాత దోస్తులని కలుసుకుని, మాస్టార్లని పరామర్శించి నాలుగు రోజులు సరదాగా గడిపి తిరిగి వచ్చేవాడు. ఇలా సెలవుల్లో వెళ్ళినప్పుడల్లా ఒంటెద్దు బండీ, రెహమానూ, డ్రిల్ మాస్టారు మూర్తి గారూ మరీ మరీ ఆప్తులుగా మిగిలి పోయారు. తరవాత ఎమ్. బి. బి. ఎస్. లో చేరడం, అమ్మమ్మా తాతగారూ పోవటంతో ఆ ఊరి రాకపోకలు తగ్గిపోయాయి. అయినా, పిల్లలకి క్రమశిక్షణ శరీరానికీ, చదువులో మనస్సుకీ రావాలి అని గట్టిగా వాదించే డ్రిల్ మాస్టారు ఎప్పుడూ తనని కారు దిగగానే బండిలో ఎక్కించుకుని ఎంకిపాటలు పాడుతూ మూడు మైళ్ళ గతుకుల రోడ్డన్న మాటని మరిపిస్తూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండే రెహమాన్ తన క్లాసుమేట్ ఏడవ తరగతిలో. కానీ, ఆర్థిక పరిస్థితి కారణంగా హైస్కూలు చదువు మధ్యలోనే వదిలి బండినీ, ఎద్దునీ కొనుక్కుని కిరాయికి తిరిగే రెహమాన్‌ని చూస్తే జాలీ, ప్రేమా ముంచుకొస్తూ ఉండేది. ఒకసారి బండీ బాడుగ తీసుకోమని బలవంతం చేస్తే మరో పది రూపాయల కాగితం అతని గుప్పెట్లో కుక్కినా తీసుకోకుండానే రెహమాన్, "రాధ బాబూ! మన ఇద్దరం ఓ నాటి దోస్తులం. నీ దగ్గిర ఇప్పుడే కాదు, ఎప్పుడూ డబ్బు తీసుకోలేను. నా బుణం తీర్చుకోలేనని భయపడకు. నువ్వు డాక్టరువిగా. నే ఓ సారి వచ్చి నీ ఇంట్లో ఉంటాను. లేకుంటే నీ దగ్గిర కంపౌండరుగా వచ్చేస్తాను. ఏం— రమ్మంటావా" అంటూ నవ్వి ఖాళీబండీ తోలుకుంటూ వెళ్ళిపోయాడు. అతను ఇప్పుడెలా ఉన్నాడో! అప్పట్లో డ్రిల్ మాస్టారు ఎలా ఉన్నారో! ఒక్క రోజు డ్రిల్‌కి రాకున్నా ఆయన సహించలేకపోయేవారు. పైగా ప్రతి కుర్రాడూ గుర్తే ఆయనకి.

చదువు అయి ప్రాక్టీసు పెట్టడం, పెళ్ళి చేసుకోవడం, అమ్మా, నాన్నా పోవడంతో జీవితం పూర్తిగా మారిపోయింది. మామయ్య నాలుగు సార్లు రమ్మని రాసినా వీలుకాక వెళ్ళలేకపోయాడు. హఠాత్తుగా ఈ ఉత్తరంతో రాధాకృష్ణ బాల్యజీవితం అంతా సుడి తిరిగి వచ్చింది.

"వెళ్ళాలి. తప్పక వెళ్ళిరావాలి." దృఢ నిశ్చయంతో లేచాడు.

కాన్వెంట్‌నించి యూనిఫారమ్ దుస్తులతో పిల్లలిద్దరూ ఇల్లు చేరారు. "డాడీ. . ." అంటూ స్కూలు కబుర్లు మొదలెట్టింది పాప.

* * *

రాధాకృష్ణ కారులో భార్యనీ, పిల్లలనీ తీసుకుని బయలుదేరాడు, మేనమామకి పొందూరు ఖద్దరు పంచా, ఉత్తరీయం, అత్తకి మాధవరం జరీచీరా తీసుకుని. మధుమతి స్వీట్లు కూడా తెమ్మన్నది. అన్నీ తీసుకుని బయలుదేరారు. సూర్యాపేటలో ఆగి, కాఫీ టిఫినూ తీసుకుని విజయవాడలో రాత్రి మనోరమలో దిగి తెల్లవారి స్నానం అదీ పూర్తి చేసుకుని మేనమామగారి ఊరుకి బయలుదేరాడు.

'మామయ్య రాసినట్లు రోడ్డు ఫరవా లేదు, అనుకుంటూ పాత జ్ఞాపకాలని నెమరు వేసుకుంటున్నాడు. ఊరు రానే వచ్చింది. ఏ మంతగా మారినట్లు లేదు. అయితే, కొన్ని కాఫీ హోటళ్ళూ, బట్టల దుకాణాలూ కొత్తగా కనిపించాయి. కూరలమార్కెట్టు కూడా వెలిసినట్లుంది.

నాలుగు రోడ్ల జంక్షన్‌లో కారు స్లో గా పోనిస్తూ—'సార్! ఎటు' అని అడిగాడు డ్రైవరు. అప్పుడే కొందరు పిన్నలూ పెద్దలూ వంగి కారులోకి చూస్తూ ఎవరింటి కెళ్ళాలీ అని అడుగుతున్నారు.

"అటు రైట్‌కి పోనివ్వు. ఆ( అదిగో, ఆ డాబా ఇల్లు" అంటుండగానే డ్రైవరు హారన్ వేసి కారు ఆపాడు. మామయ్య అప్పుడే వాకిట్లోకి వచ్చేశాడు. ఆయన వెనక అత్తయ్య చిన్న కూజాతిండె అంత చెంబుతో నీళ్ళు తెస్తున్నది. పాలేరు సామానులు దింపటానికి కారు వెనక్కి వచ్చేశాడు, తలకి తువ్వాలు చుట్టుకుంటూ.

"అరె, రాధా! అదేంటీ మధుమతి అంత చిక్కిపోయిందా! ఏరీ మీ బుల్లి హీరో హీరోయినూ? వీళ్ళిద్దర్నీ కాన్వెంటులో చేర్పించావు కదూ! ఈ ఊళ్ళో హైస్కూల్లో అమాత్రం చదువు చెప్పరనా; లేక మీ ఆవిడ వదిలి ఉండలేదనా" అంటూనే పిల్లలిద్దరినీ దగ్గిరకి తీసుకుని ముద్దు పెట్టుకుని— "రండి లోపలికి, రాధా! నే నింకా ఈ ఊళ్ళో ఉండగానే నీ రాకపోకలు తగ్గిస్తే ఎలాగురా" అంటూంటే ఆయన గొంతు జీరగా పలికింది. రాధాకృష్ణ కళ్ళలో నీటిపొర కదిలింది.

"లేదు, మామయ్యా! రావాలనే ఉన్నా బొత్తిగా తీరుబడి లేకుండా ఉంది" అన్నాడు ఎలాగో ఒకలాగా.

"మీ అత్తయ్య వేడినీళ్ళు, వేడివేడి ఉప్మా ఫిల్టర్ కాఫీ రెడీ చేసేసింది. రండి" అంటూంటే మధుమతి ముందు లోపలికి నడిచింది. ఇంతలో ఎవరో "రాధ బాబూ! అరెరె . . . ఎంత మారిపోయావూ" అంటూ పలకరించింది ఓ ముసలావిడ.

"నేనే, అమ్మమ్మా, బాగున్నావా! మీ పిల్లలంతా బాగున్నారా!" కబుర్లు చెప్తూంది ఆవిడ. వింటూన్నాడు రాధాకృష్ణ. ఇంతలో వెనకనుంచి ఒక లారీ, దాన్నిండా మనుష్యులూ ఆగి ఉన్న అంబాసడర్ కారుని తప్పించుకుని ముందుకి వెడుతూ ఉంటే ఆ లారీలోని వాళ్ళని చూస్తూ అలాగే నిలుచున్నాడు.

"ఒరే, శేఖరంగా, వచ్చావురా! పాత స్టూడెంటువి—" ముసలమ్మ వాళ్ళని పలకరిస్తూంది. ఇంకా ఏవేవో పలకరింపులూ, నవ్వులూ, కబుర్లూ.

ఆ ముఖాల్లో కొన్నింటిని గుర్తుకు తెచ్చుకుంటూన్నాడు. లారీకి ముందు 'కస్తూరీ హైస్కూలు ఎక్స్‌స్టూడెంట్సు' అన్న రంగు రంగు అక్షరాలున్న బట్ట గాలికి కదులుతూ ఎగురుతూంది.


"రేయ్, రాధా!" ఒక్క ఉరుకు ఉరికి రాధాకృష్ణని గట్టిగా వాటేసుకున్నాడు దుమ్ముతో నిండిన బట్టలున్న నడి వయస్కుడు.

రాధాకృష్ణ ఉలిక్కిపడి పట్టితో నిండిన ఆ చేతుల నించి తప్పించుకుంటూ అతని ముఖంలోకి చూసి గుర్తించి— "అరె! శర్మా, నువ్వా!" అని తొట్రుపాటుతో బోయిన చేతులని ఆత్మీయంగా నొక్కుతూ మరీ దగ్గరికి లాక్కుంటూ ఉంటే పాప విసుగ్గా ముఖం పెట్టి—"డాడీ! రండి లోపలికి పోదాం" అంటూంది కానీ, ఆ మాటలు వినిపించడం లేదు.

"ఓయ్, రాధాకృష్ణా! గుడ్‌మార్నింగ్" అంటూన్నాడు మరొక అతను.

"డాక్టర్ అయాడా ఇతను" అంటూంది మరో గొంతు.

"హలో, వాసూ! మీ రంతా ఎలా కలిశారూ!" రాధాకృష్ణ శర్మ వైపు తిరిగి అడుగుతూంటే. "ఒరే ... రండిరా. మాటలు తరవాత. ముందు విడిది చేరాలి. కాఫీ పోసుకుని ఊరిమీద పడదాం" అంటూంటే, లారీ బయలుదేరుతూంటే శర్మ పరుగున వెళ్ళి లారీ అందుకుని పైకి ఎక్కి "రాధా, నువ్వు వస్తావా మా విడిదికి" అన్నాడు. మామయ్య 'మీరో రండిరా' అని బిగ్గరగా కేకపెడుతూన్నాడు. రాధాకృష్ణకి కూడా



ప్రాణ భయం
చిత్రం — బాలి
(కేంబ్రిడ్జి)

పరుగున వెళ్ళి ఆ లారీ అందుకుని ఎక్కి వాళ్ళలో ఒకడై హాయిగా అల్లరి చెయ్యాలనే కోరిక క్షణం మెదిలింది కానీ, ఆ లారీ దుమ్ము కొట్టుకుంటూ వాళ్ళలో కలవ గలడా ఇప్పుడు? ఆగిపోయాడు అలాగే.

"శర్మగాడు ఉద్యోగం దొరక్క లారీ డ్రైవర్గా తరవాత ఆ లారీనే కొనేసుకుని వ్యాపారంలోకి దిగాడు. డబ్బు చాలా గడించినా, ఈ లారీ అంటే వాడికి ప్రాణం. ఎక్కడికైనా సరే లారీలోనే వెడతాడు. గుడివాడలో ఉన్న స్నేహితులని ఈ లారీలో వేసి లాక్కు వచ్చేస్తున్నాడు. వాడి అల్లరి అప్పటికీ, ఇప్పటికీ అలాగే ఉందిరా. ఈ ఊరికి ఎప్పుడొచ్చినా హైస్కూలునీ, డ్రిల్ మాస్టారునీ, నన్నూ చూడందే వెళ్ళడు. నీకే కాదు, హైస్కూల్లో చదివే ప్రతి స్టూడెంటుకీ నేను మామయ్యనే" అంటూ మామయ్య లోపలికి దారి తీశాడు.

మరో ట్రాక్టరులో కొందరు పెద్దగా కేకలు పెడుతున్నారు, 'కస్తూరి హైస్కూలుకీ జై' అంటూ. అదీ స్టూడెంట్సు కోసం చేసిన విడిది వైపు వెళ్ళిపోతూ ఉంటే, ఓ అడుగు వెనక్కి వెళ్ళి ఆ రోడ్డు మలుపు తిరిగే వరకూ చూస్తూ అలాగే నిలబడిపోయాడు డాక్టర్ రాధాకృష్ణ.

"రాధా! రారా కాఫీ చల్లారిపోతూంది." మేనమామ కేకకి లోపలికి వెళ్ళి ఇల్లు నాలుగు మూలలా పరీక్షగా చూస్తూ పర్సు విప్పి చేత్తో పట్టుకుని 'హేంగరు లేదు, మామయ్యా' అంటే అత్త నవ్వి 'పల్లెటూరి వాళ్ళకి మేకులే హేంగర్లు' అంటూంది లోపలి నించి. అప్పుడే పిల్లలిద్దరూ టిఫిను తిని పెరటిలో ఆవుదూడనిచూస్తూ అల్లరిచేస్తున్నారు.

"డాడీ! ఈ దూడని హైదరాబాద్ పట్టుకెడదాం" అంటూంది పాప. "డిక్కీలో ఎక్కించేస్తా" అంటున్నాడు బాబు.

టిఫినూ కాఫీ అయిన తరవాత ఇల్లు అంతా చూసి, పెరడంతా చూసి, మొక్క మొక్కనీ పరీక్షించి మామయ్యతో కబుర్లకి దిగాడు.

"సపోటా, దానిమ్మ ఇదివరకు లేవు కదూ. వాకిట్లో మాధవీ లతా, రాధా మనోహరాలూ ఆ నాటి తీగలేనా, మామయ్యా. అన్నట్టు ఎర్రగేదె ఏమైందీ?సుబ్బడు పాలేరుబాగున్నాడా?" ఇలా సాగాయి కబుర్లు.

"రాధబాబూ, బాగున్నావా?" పాత పాలేరు వచ్చి కుశల ప్రశ్నలతో అర్ధగంట వరకూ వదల్లేదు. పది రూపాయల కాగితం తెచ్చి అతని చేతిలో పెట్టినా వద్దంటూనే అందుకుని "పాత చొక్కా ఓటి పారేసి వెళ్ళు, బాబూ" అంటూ అప్పటికి వెళ్ళిపోయాడు. మళ్ళీ కబుర్లు హైస్కూలు వీధికి వెళ్ళాయి.

"అన్నట్టు, మామయ్యా, అప్పటి మాస్టార్లెవరన్నా ఉన్నారా ఇప్పుడు?" హఠాత్తుగా అడిగాడు.

"ఒక రిద్దరు ఉన్నారు. అందులో డ్రిల్ మాస్టారు మూర్తి ఒకరు. ఆయన సర్వీసంతా ఈ ఊరే—దాదాపుగా. ఆరు నెలల క్రితం కాబోలు రిటైరైనారు. మగపిల్లలిద్దరూ చదువులో పైకి రాలేదు. ఆడపిల్ల పెళ్ళి కాక ఉండి ఉండి అన్యమతస్థుడితో లేచిపోయింది. ఆ అవమానం భరించలేక మాస్టారి భార్య ఆత్మహత్య చేసుకుంది. మగపిల్లలు బతుకు తెరువు కోసం పట్నం చేరారు. ఓ వైపు సంసారం చిరిగిన విస్తరిలా అవడం, మరో వైపు రిటైరై పోవడంతో దాదాపు మతి పోగొట్టుకున్నవాడిలా అయి మంచం పట్టాడు. అతని పాత శిష్యురాలు కాఫీకొట్టు కనకం కాఫీ వగైరా ఇస్తుంది ప్రతి రోజూ. అన్నమూ ఎవరో ఒకరు పెడుతూ ఉంటారు. ఎక్కడా లేకుంటే మనింటికి సరాసరి రమ్మనీ, నీ కోసం మా ఇంటి తలుపు ఎప్పుడూ తెరిచే ఉంటుందనీ మరీ మరీ చెప్పాను. ఎంత చెప్పినా రెండు మూడు సార్లు తప్ప రాలేదు."

"అయ్యో!" నిట్టూర్చాడు రాధాకృష్ణ. మామయ్య తిరిగి చెప్పటం మొదలు పెట్టాడు.

"ఆయనమనస్తత్త్వంఏమిటో అర్థం కావటం లేదు. రిటైరై పోయినా సరిగ్గా డ్రిల్ క్లాసులుండే సమయానికి డ్రెస్ వేసుకుని విజిల్ పట్టుకుని స్కూలుకు వెళ్ళి కూర్చుంటాడు. కొత్తలో ఏం చెప్పలేక హెడ్మాస్టరు మౌనంగా ఊరుకునే వారట. కానీ, కొత్తగా వచ్చిన డ్రిల్ మాస్టారు కుర్రాడు. చికాకు పడ్డాడట. ఇంక హెడ్మాస్టరుగారు స్కూలుకి రావద్దని గట్టిగా చెప్పవలసి వచ్చింది. దానితో ఆయన డీలా పడిపోయి పిచ్చి వాడిలా ఊరంతా తిరుగుతూ, కనిపించిన ప్రతి కుర్రాడినీ డ్రిల్ చేస్తావా అని అడగటం, ఎవరూ రానంటే ఊరు చివర గొడ్లుకాసేవారికి చాక్లెట్లూ మరమరాలూ కొనిచ్చి వాళ్ళచేత డ్రిల్ చేయించే వాడు. కొంత సేపు అవగానే విసుగు కలగడం, గొడ్లు చేలల్లో పడటం, తల్లిదండ్రులు వాళ్ళని చావగొట్టడం—చాలా గందరగోళం జరిగిందిట. ఇదంతా ఊళ్ళో అందరూ వింతగా చెప్పుకుంటున్నారు. ఈమధ్య డ్రిల్మాస్టారు చాలా జబ్బు పడ్డారు. హెడ్మాస్టరు చాలా మంచివారు. పైగా ఆయనా కొద్ది రోజుల్లోనే రిటైర్ కావలసిన వయస్సు. ఆయన ఈ డ్రిల్ మాస్టారిని వెయ్యి కళ్ళతో కనిపెట్టి చూస్తున్నారుట. డాక్టరునితెచ్చి మందులు వాడి డ్రిల్ మాస్టారిని మామూలు మనిషిని చేశారు. ఒక వారం నించీ మరీ హుషారుగా ఉన్నారెందుకో డ్రిల్ మాస్టారు! అంటే ఆయనకి ఎవరో డ్రిల్ చేసే కుర్రాడు దొరికి ఉంటాడు అనుకున్నాను. నిన్ననే చూశాను —ఆయన ముఖంలో ఏదో కొత్త కాంతి వచ్చింది" అంటూ కబుర్లు చెపుతూనే ఉన్నాడు మామయ్య. రాధాకృష్ణ అవన్నీ శ్రద్ధగా వింటూనే ఉన్నాడు. లోపలి నించి అత్త గట్టిగా కేక పెట్టింది.

"వంట అయింది. మధుమతికి ఆకలిగా ఉందిట. మేనమామా మేనల్లుడూ కాస్సేపు కబుర్లు కట్టి పెట్టాలి."

"అబ్బ, అప్పుడే భోజనమా"


"పన్నెండు గంటలు కావస్తూంటేనూ. భోజనం కాగానే నువ్వు రెస్టు తీసుకో. నే నలా హైస్కూలు దగ్గరకి వెళ్తాను. నువ్వు నాలుగు గంటలకి అక్కడికి వస్తే చాలు. అన్నట్టు ఈ ప్రోగ్రామ్కి మీ ఎక్స్ స్టూడెంట్సులో ఆడపిల్లలూ చాలామందే రావడం విశేషం. వాళ్ళందరికీ విడిది ప్రెసిడెంటుగారి ఇంట్లో. రాత్రికి విందు మాత్రం అందరికీ కలిసి ఉంటుంది" అంటూ భోజనానికి లేచాడు మామయ్య.

భోజనం చేసి రాధాకృష్ణ విశ్రాంతి తీసుకుంటూ ఉంటే తమలపాకులు పట్టుకుని మధుమతి వచ్చి దగ్గరగా కూర్చుని ఆకులు అందిస్తూ—"మీ మామయ్యకే గనక ఓ ఆడపిల్ల ఉన్నట్లయితే నే నెక్కడ ఉండేదాన్ని? హాయిగా ఇల్లరికం అల్లుడై ఉండేవారు" అంటూ నవ్వింది.

"జవాబు చెప్పనా లేదు" అన్నాడు నిద్ర మత్తు వదిలించుకోవాలన్నట్లుగా.

"మీరింత పెద్దవారైనా చిన్నవాడిని పిలిచినట్లు ఆ 'రాధా' అన్న పిలుపేనా ఇంకా." చిరుకోపంతో అంటూంటే, "ఆ పిలుపు లోని మాధుర్యం నీ కేం తెలుసు." అంటూండగానే శర్మా, శేషగిరి వగైరా స్నేహితులు 'రాధాకృష్ణా' అంటూ వచ్చేశారు. తన బాల్య మిత్రుల్లో కొందరు

చెట్టు - చేమ                ఫోటో— బాల్ పావస్కర్ (కొల్హాపూర్)



ఆశ్లేష పరుగు పందెం అయిన తరవాత పొందిన ఆయాసం ఇంతా అంతా కాదు. నరహరి నాలుగడుగులు నడిస్తే చప్పున వచ్చేస్తుంది ఆయాసం.

---

'వద్దు' అంటూ కళ్ళు గట్టిగా మూసుకుని పడుకున్నాడు. తెల్లవారి ఎనిమిది దాటిన తరవాత గానీ నిద్ర లేవలేదు.

* * *

లేస్తూనే కాఫీ తాగి 'వెళ్ళిపోదాం, మామయ్యా' అన్నాడు.

"వెళ్దువుగాని! [illegible] లలితా-సుజాతాని ఈవేళ భోజనానికి పిలిచాను" అని బలవంతంగా ఆపాడు. భోజనానికి వచ్చిన లలితతో, మిగతా వాళ్ళతో యాంత్రికంగా మాట్లాడాడు కానీ, సంతోషం లేదు అతనిలో. సాయంత్రం అయిదు అవగానే కారులో బయలుదేరారు. భార్యా పిల్లలూ మేనమామ పెట్టిన కొత్త బట్టలు కట్టుకున్నారు. రాధాకృష్ణని కూడా పంచెలు కట్టుకోండి అని వదల్లేదు అత్త. స్కూలుకి డొనేషన్‌గా అయిదు వందలు ఇచ్చి ప్రయాణమై ఊరు చివరికి వస్తూండగా హైస్కూలు దగ్గర కారు కాస్త నెమ్మదిగా పోనివ్వమని ఆ స్కూలుని చూస్తూ డోర్ తెరుచుకుని దిగి కారుని ఆనుకుని అలా క్షణం నిలబడిపోయాడు.

స్కూలు గ్రౌండులో హెడ్మాష్టరు గారి చేత డ్రిల్ చేయిస్తూన్న డ్రిల్ మాస్టారు కనిపించి నిటారుగా నిలుచున్నాడు రాధాకృష్ణ.

అసలే స్థూల శరీరం. అందులో యాభై దాటిన వయస్సూ. అయినా, డ్రిల్ మాస్టారి మనశ్శాంతికోసం తనే స్టూడెంట్‌గా మారి ఆయాసపడుతూ ఆయన డ్రిల్ చేస్తూంటే రాధాకృష్ణకి కళ్ళలో నీళ్ళు తిరిగాయి.

ఎంత మంచి మనస్సు హెడ్మాష్టరు గారిది! పరుగున వెళ్ళి ఆయన్ని ప్రక్కకి లాగి తను డ్రిల్ చేయాలనిపించింది. కానీ, ఆవేశాన్ని అణుచుకుంటూ ఆగిపోయాడు. నేనీ ఒక్క రోజు చేసి ప్రయోజనం లేదుగా. అనుకుంటూ మనసులోనే ఆ ఇద్దరు మాస్టర్లకి నమస్కరిస్తూ ఏదో కొత్త జీవితంలోకి అడుగు పెడుతున్నట్లుగా లోలోపల ఏవో నిర్ణయాలు చేసుకుంటూ వెళ్ళగానే హెడ్మాష్టరుగారిని ఉత్తరంలో తన నిర్ణయాలని తెలపాలని ఊహించుకుంటూ కారులో కూర్చుని, డోర్ వెయ్యగానే కారు కదిలి ముందుకి దూసుకుపోయింది. కానీ, రాధాకృష్ణకి డ్రిల్ మాస్టారూ, ఆయన ఆజ్ఞలని తూచా తప్పకుండా పాటించే హెడ్మాష్టరూ మనస్సులో కదులుతున్నారు. ★

# వైద్య విజ్ఞానం

## ఆయాసం

### డాక్టర్ గుంటుపల్లి రాధాకృష్ణమూర్తి

ఆయాసానికి (డిస్నియా) కారణాలు అనేకం ఉన్నాయి. కానీ, ముఖ్య కారణాలు మాత్రం హృదయానికీ, శ్వాసకోశాలకూ సంబంధించిన వ్యాధులే. ఆయాసం హృద్రోగం వల్లనే కాకుండా అనేకమైన ఇతర కారణాల వల్ల రావచ్చు. కానీ, ఆయాసం లేకుండా సాధారణంగా ఏ తీవ్రమైన హృద్రోగమూ ఉండదు.

మామూలుగా కండరాల అలసట వల్ల ఆయాసం రావడం సహజం. ఇది ఎక్కువ శ్రమ వల్లా, వ్యాయామం వల్లా వస్తుంది. కానీ, కొన్ని వ్యాధిస్థితులలో పూర్వం ఎప్పుడూ ఆయాసం రానంత కొద్ది వ్యాయామంతోటే ఎక్కువ ఆయాసం వస్తుంది. ఎంత శ్రమ వల్ల ఆయాసం వస్తుంది? ఎంత త్వరగా ఇది ప్రారంభమవుతుంది? ఈ రెండు విషయాల వల్ల హృదయం యొక్క ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవచ్చు. కొద్దిపాటి ఆయాసాన్ని కూడా తెలుసుకోవడానికి మెడలోని కండరాలనూ, డొక్కలలోని కండరాలనూ చూడాలి. ఇవి పని చేయడం ప్రారంభించాయంటే—అంటే ఎగపోత ఆరంభం అయిందంటే — ఆయాసం ఉన్నదని గుర్తించవచ్చు.

ఆయాసానికి ముఖ్య కారణం హృదయరోగం. హృదయంలో ఏ భాగం తీవ్రమైన వ్యాధికి గురి అయినా, ఆయాసం తప్పదు. గుండె కండరం రోగగ్రస్తమై బలహీనం కావచ్చు. లేకపోతే, కవాటాలు సరిగా పనిచేయ్యక పోవచ్చు. లేదా, పుట్టుకతో ఏర్పడిన లోపాల వల్ల మలిన రక్తం శుభ్రపడడానికి ఆటంకం కలగవచ్చు. ఎందుచేతనైనాసరే గుండెకు కొంతవరకూ సర్దుకుపోగల (కాంపెన్సేషన్) శక్తి ఉన్నది. గుండెలో ఒక భాగం బలహీనమైతే దానికి ముందు ఉన్న భాగం పెద్దదై, బలవంతమై రక్తప్రసరణ కార్యాన్ని నెరవేర్చగలదు. ఇటువంటి సమయంలో వ్యాధిలక్షణాలే బయట పడవు. కొంత కాలానికి హృదయానికి ఇలా సరిపుచ్చుకుపోగల శక్తి తగ్గిపోతుంది. అప్పుడు ఆయాసం అవతరిస్తుంది. మనిషి పడుకుంటే ఊపిరి అందదు. అందుకని రాత్రంతా నిటారుగా కూర్చునే గడుపుతాడు. గుండె ఎడమవైపు సక్రమంగా పని చేయటం లేదనీ, శ్వాసకోశాలలో రక్తం నిలవ ఉండిపోతున్నదనీ సూచిస్తుంది. మనిషి నిటారుగా కూర్చుంటే ఊపిరితిత్తులు వికసించవచ్చు. కాలేయం కిందికి జారి ఊపిరితిత్తుల మీద ఒత్తిడి కలిగించకుండా చోటు ఇస్తుంది. సహాయక శ్వాసక్రియ కండరాలు పనిచేస్తాయి. బృహత్సిరలలో రక్తపు పీడనాన్ని తగ్గిస్తుంది. దీనివల్ల ఊపిరితిత్తులలోని రక్తం గుండెలోకి ప్రవహించ గలుగుతుంది. హృద్రోగంలో సంభవించే ఆయాసానికి ప్రత్యేక లక్షణాలేవీ లేవు కానీ, శరీరం నీలిరంగు దాల్చడం మాత్రం జరగవచ్చు. ఈ ఒత్తిడికి తట్టుకోవడానికి గుండె పెద్దదవుతుంది. రోగిని పరీక్షించడంతో, ఎక్స్-రే తీయడం వల్లా హృదయం పెద్దదైన విషయం గుర్తించవచ్చు. గుండె పెద్దది కాకుండా ఆయాసం వస్తే ఇతర కారణాల కోసం చూడాలి.

గుండెకు బయటినుంచి ఒత్తిడి కలిగించే కారణం ఏదైనా సరే ఆయాసానికి దారి తీస్తుంది. గుండె చుట్టూ ఉండే సన్నని పొర పెరికార్డియం రెండు పొరల మధ్య విదాహస్థితి వల్ల నీరు (పెరికార్డియల్ ఎఫ్యూషన్) చేరి ఒత్తిడి కలిగించవచ్చు. రొమ్ముకుహరంలో పెరిగే దుర్మాంసాలూ, పుపుసవేష్టనం (ప్లూరా) పొరల మధ్య చేరే చెడునీరూ (ప్లూరల్ ఎఫ్యూషన్), జలోదరం (ఎసైటిస్) వగైరాలు గుండెకు ఒత్తిడి కలిగించవచ్చు. శ్వాసమార్గంలో ఎక్కడైనా సరే—ముక్కులో గానీ, సప్తపథంలోగానీ, గాలి గొట్టంలో గానీ, శ్వాసనాళికలలో గానీ— అవరోధం ఏర్పడితే ఎగస తప్పదు. ఈ అవరోధానికి ముఖ్య కారణాలు శిశువులలో డిఫ్తీరియా జ్వరమూ, తప్పు పొరపడిన పరాయి పదార్థాలూ, శ్వాసకోశం వ్యాధులలోకూడా ఇది సాధారణంగా వచ్చేదే. న్యుమోనియా, బ్రాంకో-న్యుమోనియా జ్వరాలలోనూ, ఊపిరితిత్తికి చిల్లి పడినప్పుడూ (స్పాంటేనియస్ న్యూమో థొరాక్స్) ఉబ్బసం జబ్బులోనూ, ప్రమాదకరమైన కత్తిపోట్లలోనూ ఆయాసం తప్పనిసరి. రక్తవిహీనత వల్ల కాళ్ళూ, కడుపూ, కనురెప్పలూ ఉబ్బిన పరిస్థితిలోకూడా ఆయాసం వస్తుంది. కానీ, ఈ రోగికి పడుకుంటే ఆయాసానికి ఉపశమనంగా ఉంటుంది. హృద్రోగి లేచి కూర్చుంటే గానీ ఊపిరి పీల్చడానికి ఉపశాంతిగా ఉండదు.

## పరీక్షలు

ఆయాసం తీవ్రవ్యాధుల లక్షణం కాబట్టి, వెంటనే వైద్యుడిని పిలిచి సలహా పొందడం అవసరం. రోగి పరీక్ష అయిన తరవాత అవసరమైతే ఎక్స్-రేలూ, ఇ. సి. జి. లూ తీయించి చూస్తారు. గొంతు పరీక్ష, రక్తపరీక్ష, మూత్ర పరీక్ష కూడా రోగ నిర్ణయంలో సహకరిస్తాయి.

## ఉపచారాలు

ఆయాసం రోగికి ఉపశాంతి లభించేటట్లు విశ్రాంతి నివ్వాలి. ఊపిరి అందక బాధపడే వారికి ప్రాణవాయువు ఇవ్వడం అవసరం. గుండె రోగికి వెనక బాక్‌రెస్ట్ ఉంచినా, ముందు డెస్క్‌లాంటి బల్ల ఉంచినా ఆనుకోవడానికి వీలుగా ఉంటుంది. వ్యాధికి తగిన చికిత్స వివరాలు వైద్యులు చెప్పినట్లు పాటించాలి. ఈ చికిత్స కారణాన్ని బట్టి మారుతూంటుంది. ఉపచారాల విషయంలో గుండెజబ్బు రోగులకు సూచించిన ప్రకారం చెయ్యాలి. ఎల్లప్పుడూ ఒక మనిషి దగ్గర ఉండి, రోగి పరిస్థితిని గమనించి డాక్టరుకు తెలుపుతూ ఉపచారాలు చేస్తూ ఉండడం అవసరం. ★